## ఒలింపియాడ్‌లో తవక్కల్ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సన్మానిస్తున్న విద్యా సంస్థల అధినేత అబ్దుల్ అజీజ్

రామకృష్ణాపూర్, మే 28 : సెమ్స్ ఒలింపియాడ్ ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఇటీవల దేశవ్యాప్తంగా నిర్వహించిన నేషనల్ సెమ్స్ (టాలెంట్ టెస్ట్)-2024లో మంచిర్యాల జిల్లాలోని తవక్కల్ విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ఆ విద్యాసంస్థల అధినేత అబ్దుల్ అజీజ్ మంగళవారం తెలిపారు. రామకృష్ణాపూర్ బ్రాంచ్ విద్యార్థులు జే అంబికా (5వ తరగతి), జే సాత్విక్ వర్మ (4వ తరగతి) ఆల్ ఇండియా మొదటి ర్యాంక్ సాధించారని పేర్కొన్నారు. మంచిర్యాల బ్రాంచ్‌లో మాలీహా అంజామ్(7వ తరగతి), మంద మర్రి బ్రాంచ్‌లో పీ హర్షిత్(3వ తరగతి) మొదటి ర్యాంక్ సాధించారని వెల్లడించారు. వీరితో పాటు, వీరి తల్లిదండ్రులను పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. మూడేళ్లుగా జాతీయస్థాయిలో నిర్వహిస్తున్న సెమ్స్ ఒలింపియాడ్‌లో తవక్కలు విద్యార్థులు గత మూడేళ్లుగా నేషనల్ ర్యాంక్‌లు సాధిస్తున్నారని తెలిపారు. ఈ విద్యార్థులు జూలైలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో క్యాష్ అవార్డ్, గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రాలు అందుకుంటారని పేర్కొన్నారు. అలాగే తమ పాఠశాల విద్యార్థులు 10వ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విషయాన్ని వెల్లడించారు. ఈ విద్యాసంపత్సరం నుంచి తమ విద్యా సంస్థలో పూర్తి ఐఐటీ ఫౌండేషన్ ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశం వాయిదా

తాండూర్, మే 28 : తాండూర్ ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించాల్సి ఉండగా, కోరం లేకపోవడంతో వాయిదా వేస్తున్నట్లు సూపరింటెండెంట్ వేణుగోపాల్ ప్రకటించారు. కేవలం ఇద్దరు ఎంపీటీసీలు సిరంగి శంకర్, రెబ్బెన యశోధ, కొన్ని శాఖల అధికారులు మాత్రమే హాజరయ్యారు. తిరిగి ఎప్పుడు నిర్వహించేది త్వరలోనే ప్రకటిస్తామని సూపరింటెండెంట్ స్పష్టం చేశారు.

## అందుబాటులో సబ్సిడీ విత్తనాలు

తాండూర్, మే 28 : వానకాలం సీజన్‌కు గాను వ్యవసాయ శాఖ ద్వారా మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో 50 బ్యాగుల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి కిరణ్మయి తెలిపారు. రైతులు తమ పట్టా పాస్ బుక్, ఆధార్ జిరాక్స్ కాపీలతో సంబంధిత ఏఈవోలను రైతు వేదికలో కలిసి, పర్మిట్ తీసుకొని విత్తనాలు తీసుకోవాలని సూచించారు.

## చెత్తను తొలగించాలి

జైపూర్, మే 28 : గ్రామంలో ఎక్కడా చెత్త, ప్లాస్టిక్ లేకుండా చూడాలని ఎంపీవో అనిల్ తెలిపారు. మొబైల్ ఆఫ్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా జైపూర్ మండలంలోని మిట్టపల్లి గ్రామ పంచాయతీని మంగళవారం సందర్శించారు. పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సెగ్రిగేషన్ షెడ్ సందర్శించి, కంపోస్ట్ పిట్‌లో కంపోస్ట్ ఎరువు తయారీ విధానాన్ని పరిశీలించారు. నర్సరీల్లో ప్రతి బ్యాగు తడిచేలా ఉదయం, సాయంత్రం నీళ్లు పోయించాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి ప్రవీణ్‌తో పాటు సిబ్బంది ఉన్నారు.

## వేంకటేశ్వర స్వామి సప్తాహం

చెన్నూర్ టౌన్, మే 28 : పట్టణంలోని జగన్నాథ ఆలయంలో వేంకటేశ్వర కథా సప్తాహం మంగళవారం ప్రారంభమైంది. పట్టణానికి చెందిన పులి పద్మ దత్తాత్రేయ శర్మ ఆధ్వర్యంలో శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికుడు, భారతీ తీర్థ పురస్కార గ్రహీత బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి ప్రవచిస్తున్నారు. ఉదయం 8 గంటల ప్రాంతంలో దత్తాత్రేయ శర్మ ఇంటి నుంచి శోభాయాత్రగా జగన్నాథ ఆలయానికి వెళ్లారు. 9:30 నుంచి 11:30 గంటల వరకు, సాయంత్రం 7 నుంచి 9.30 గంటల వరకు కథ వివరించారు.

తాండూర్: బోయపల్లిలో అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి కిరణ్మయి

కానిపేట : అవగాహన కల్పిస్తున్న ఏవో దేవులపల్లి వందన

మందమర్రి రూరల్ : అవగాహన కల్పిస్తున్న ఏఈవో ముత్యం తిరుపతి

చింతలమానేపల్లి : రుద్రాపూర్ ఎరువుల దుకాణం వద్ద ఏఈవో విజయ్

# నాణ్యమైన విత్తనాలే కొనాలి

- రసీదు, విత్తన కవర్లను భద్రపర్చాలి
- 'నకిలీ'లపై జాగ్రత్తగా ఉండాలి
- రైతులకు వివరిస్తున్న వ్యవసాయాధికారులు
- విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు

తాండూర్, మే 28 : రైతులు నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేయాలని, డీలరు నుంచి రసీదు తప్పకుండా తీసుకోవాలని, ప్యాకెట్లను పంట పూర్తయ్యే దాకా భద్రపర్చుకోవాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. నకిలీ విత్తనాలపై జాగ్రత్తగా ఉండాలని, ఎక్కడైనా విక్రయిస్తే తమ దృష్టికి తేవాలని అంటున్నారు. తాండూర్ మండలం బోయపల్లి, కత్తెర్ల గ్రామాల్లో ఏఈవో శంకర్‌తో కలిసి వ్యవసాయాధికారి గాదర్ల కిరణ్మయి.., మాదారం శ్రీ ఇంక్లైన్‌లో ఏఈవో పుష్పలత.., అచ్చలాపూర్‌లో ఏఈవో ధనలక్ష్మి ఆధ్వర్యంలో విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నకిలీ విత్తనాలపై మంగళవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. వ్యవసాయ శాఖ నుంచి అనుమతి పొందిన డీలర్లు, దుకాణాల యజమానుల నుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. ఇప్పటికే డీలర్లకు అవగాహన కల్పించామని, వ్యవసాయ శాఖ, పోలీసుల ఆధ్వర్యంలో గోదాములు, షాపులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

**మందమర్రిలో..**

మందమర్రి రూరల్, మే 28 : మందమర్రి మండలం ఆదిల్‌పేట్, పొన్నారం గ్రామాల్లో రైతులకు వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి అవగాహన కల్పించారు. విత్తనాల్లో భౌతిక, జన్యు స్వచ్ఛత గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పొన్నారం పంచాయతీ కార్యదర్శి హరీశ్, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, రైతులు పాల్గొన్నారు.

**దండేపల్లిలో..**

దండేపల్లి, మే 27 : దండేపల్లి మండలంలోని నంబాల గ్రామంలో రైతులకు మండల వ్యవసాయాధికారి అంజిత్‌కుమార్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అర్చన, రైతులు ఉన్నారు.

**కన్నెపల్లిలో..**

కన్నెపల్లి, మే 28 : భీమిని మండలంలోని బిట్టూరుపల్లి, వడాల గ్రామాల్లో ఏడీఏ ఇంతియాజ్ అహ్మద్ అవగాహన కల్పించారు. అనంతరం ప్రాథమిక సహకార సంఘ కార్యాలయంలో రైతులకు జీలుగ విత్తనాలను అందజేశారు. ఏవో విజయ్‌కుమార్, ఈవోలు వినోద్, అఫ్రోజ్, కార్తీక్, పీఏసీఎస్ సీఈవో రాజ్, రైతులు పాల్గొన్నారు.

**కాసిపేటలో..**

కాసిపేట, మే 28 : కాసిపేట మండలంలోని కోనూర్, కనికలాపూర్, వరిపేట గ్రామాల్లో రైతులకు వ్యవసాయాధికారిని దేవులపల్లి వందన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తర్ణాధికారులు అంజలి, రమ్య, రైతులు పాల్గొన్నారు.

**కోటపల్లిలో..**

కోటపల్లి, మే 28 : మండలంలోని నాగంపేట, బొప్పారం గ్రామాల్లో ఏఈవో వైష్ణవితో కలసి రైతులకు మండల వ్యవసాయ శాఖ అధికారి మహేందర్ అవగాహన నిర్వహించారు. అలాగే రొయ్యలపల్లి, ఎదుల్లబంధం గ్రామాల్లో ఏఈవో అనూష, జనగామ, ఎస్ న్వాయి, సర్వాయిపేట గ్రామాల్లో ఏఈవో రాజ్ కుమార్.., వెలమపల్లి, లక్ష్మీపూర్ గ్రామాల్లో ఏఈవో శేఖర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

**వాంకిడిలో..**

వాంకిడి, మే 28 : వాంకిడి మండలంలోని గణేశ్‌పూర్ గ్రామంలో ఏఈవో వెంకటేశ్, చౌపన్‌గూడ గ్రామంలో ఏఈవో రాజేశ్వర్, ఖైరిట్ గ్రామంలో ఏఈవో పరిమళ, ఖమాన గ్రామంలో మానస, లింబుగూడ గ్రామంలో శంకర్, జైత్‌పూర్ గ్రామంలో తాండవ కృష్ణ, చిల్లాటిగూడ గ్రామంలో అరవింద్.. రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

**చింతలమానేపల్లిలో..**

చింతలమానేపల్లి, మే 28 : చింతలమానేపల్లి మండలంలోని రుద్రాపూర్, గూడెం గ్రామాల్లో ఏఈవోలు విజయ్, హెబ్జీబా అవగాహన సదస్సులు నిర్వహించారు. నకిలీ విత్తనాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

**బెజ్జూర్‌లో..**

బెజ్జూర్, మే 28 : బెజ్జూర్ మండలం ఊట్సారంగపల్లి, అర్కగూడ గ్రామాల్లో రైతులకు ఏఈవో రవితేజ అవగాహన కల్పించారు. నకిలీ విత్తనాల జోలికి వెళ్లకుండా ప్రభుత్వ ఆమోదిత కంపెనీలకు సంబంధించినవే వాడాలని సూచించారు. వేసవి దుక్కులు దున్నడం, పచ్చిరొట్ట వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.

**సిర్పూర్(టీ)లో..**

సిర్పూర్(టీ), మే 28 : సిర్పూర్(టీ) మండలకేంద్రంలో ఎరువుల దుకాణాలను వ్యవసాయాధికారి మధులత తనిఖీ చేశారు. పలు గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. పారిగాం గ్రామంలో ఏఈవో శ్రీనివాస్, భూపాలపట్నంలో ఏఈవో శోభారాణి, సిర్పూర్(టీ)లో ఏఈవో కవిత రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

దండేపల్లి : నంబాలలో అంజిత్ కుమార్

కోటపల్లి : ఏవో మహేందర్, ఏఈవో వైష్ణవి

కన్నెపల్లి : వడాలలో..

బెజ్జూర్ : ఊట్సారంగపల్లిలో..

ప్రధానోపాధ్యాయులకు యూనిఫామ్స్ అందజేస్తున్న డీఆర్డీవో కిషన్

## హెచ్‌ఎంలకు యూనిఫామ్స్ అందజేత

హాజీపూర్, మే 28 : హాజీపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పంపిణీ చేసే యూనిఫామ్స్‌ను బుధవారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు డీఆర్డీవో కిషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 37 పాఠశాలకు గాను 5 పాఠశాలల్లోని 1018 మంది బాలురు, 979 బాలికలకు అందినట్లు తెలిపారు. నాణ్యతతో ఉండాలని మహిళా సంఘాల సభ్యులకు సూచించారు. ఆయన వెంట ఎంఈవో పోచయ్య, ఏపీఎం రాజన్నతో పాటు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

చింతలమానేపల్లి, మే 28 : చింతలమానేపల్లి ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో డుబ్బుల నానయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కోట ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు తమ నివేదికలతో సమావేశానికి సకాలంలో హాజరవ్వాలని సూచించారు.

**ఆసిఫాబాద్‌లో..**

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, మే 28 : ఆసిఫాబాద్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అరిగేలా మల్లికార్జున్ అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. అధికారులు తమ నివేదికలతో హాజరు కావాలని పేర్కొన్నారు.

## శతాధిక వృద్ధుడి మృతి

జీ రాజం(ఫైల్)

బెల్లంపల్లి, మే 28 : బెల్లంపల్లి పట్టణం గంగారం నగర్‌కు చెందిన శతాధిక వృద్ధుడు గుండా రాజం (107) మంగళవారం మృతి చెందాడు. 40 ఏండ్లు సింగరేణిలో పని చేశారు. రిటైర్డ్ అనంతరం వ్యవసాయమే ప్రధాన వృత్తిగా చేసుకున్నారు. ఆయనకు ఇద్దరు కొడుకులు, ముగ్గురు బిడ్డలు. కొడుకు చంద్రమాణిక్యం సీపీఐ జిల్లా సమితి సభ్యుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా విధులు నిర్వర్తిస్తున్నారు. కాగా, సీపీఐ శ్రేణులు మృత దేహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

మందమర్రి రూరల్, మే 28 : మందమర్రి మండలంలోని సండ్రోన్‌పల్లిలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ పాటిల్ శ్యామల గ్రామస్తులకు పరీక్షలు చేశారు. జాగ్రత్తలతోనే వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని, పలు వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గ్లోరీ, హెల్త్ అసిస్టెంట్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్, స్వప్న, తార, సరస్వతి, రజిత, పద్మ, సుజాత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఆర్పీల సేవలు అభినందనీయం

రెబ్బెన, మే 28 : వేసవి సెలవుల్లో పిల్లల పుస్తక పఠన అభివృద్ధి కోసం తోడ్పాటునందిస్తున్న రెబ్బెన మండల సీఆర్పీల సేవలు అభినందనీయమని రెబ్బెన ఎంఈవో వెంకటేశ్వర స్వామి కొనియాడారు. రూమ్ టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన వేసవి శిబిరాలు 20 గ్రామాల్లో నిర్వహించినట్లు తెలిపారు. నిత్యం ఒక గ్రామాన్ని ఎంచుకొని ఉదయం 7 నుంచి 10 గంటల వరకు పాఠశాల ఆవరణ, కమ్యూనిటీ పరిసరాల్లో పఠన కృత్యాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

## ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

అంజన్న (ఫైల్)

లక్షెట్టిపేట, మే 28 : లక్షెట్టిపేట మండలం దొడేపల్లి గ్రామానికి చెందిన పొన్న అంజన్న(29) అనారోగ్యం భరించలేక మంగళవారం ఉరేసుకొని మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అంజన్న కూలీ పని చేసుకునేవాడు. కొంత కాలంగా కడుపు నొప్పి, సైనస్‌తో అవస్థపడుతున్నాడు. కుటుంబ సభ్యులు దవాఖానల్లో చూపించినా నయంకాలేదు. బాధ భరించలేక మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకునాడు. అంజన్న తండ్రి పొన్నం చిన్నయ్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ-2 రామయ్య కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు.

## కొనుగోలు కేంద్రాల సందర్శన

వేమనపల్లి, మే 28 : మండల కేంద్రంతో పాటు దస్నాపూర్, గొర్లపల్లి, నీల్వాయి గ్రామాల్లోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం తహసీల్దార్ రమేశ్ సందర్శించారు. రైతులకు కేంద్రాల వద్ద తగిన సౌకర్యాలు కల్పించాలన్నారు. ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు లారీలు వచ్చేలా చూస్తామన్నారు. ఆయన వెంట రైతులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రెబ్బెన, మే 28 : రెబ్బెన మండలం నంబాల గ్రామంలో బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ రెబ్బెన ఏఈ ఇమ్రాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతుల కారణంగా ఉదయం 8 నుంచి 11 గంటల వరకు ఉండదని, వినియోగదారులు గమనించాలని కోరారు.

## రిజర్వేషన్ అమలుపర్చండి

దండేపల్లి, మే 28 : ఏజెన్సీలో ఎస్సీ వార్డు సభ్యుల రిజర్వేషన్ అమలుపర్చాలని దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. దండేపల్లి మండల కేంద్రంలో మంగళవారం వారు మాట్లాడారు. పంచాయతీ రాజ్ చట్టం ద్వారా 2018లో జీపీ ఎన్నికల్లో ఏజెన్సీ గ్రామాల్లో ఎస్సీ వార్డు సభ్యుల రిజర్వేషన్ తొలగించారన్నారు. ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇస్తున్న సందర్భంలో మళ్లీ కొనపాగించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోళ్ల రాజమల్లు, మాల మహానాడు మండలాధ్యక్షుడు మాడ దయాకర్, కొండ నరేశ్, రాజలింగు, సత్తయ్య, చంద్రయ్య, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులను నియమించాలి

కాగజ్‌నగర్, మే 28 : ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్య కార్మికులను నియమించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎటూకూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆడె ప్రకాశ్, సంఘం ప్రతినిధులు భిక్షపతి, శ్రావణ్‌కుమార్, యాదగిరి, రాకేశ్, రవికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. రూ.కోట్లు వెచ్చించి పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం బాగానే ఉన్నా, తరగతి గదులు, మరుగుదొడ్లు శుభ్రం చేసేందుకు కార్మికులు లేక విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పాఠశాలల పునఃప్రారంభానికి ముందుగానే కార్మికులను నియమించాలని కోరారు.

## బీసీ గణన చేపట్టాలి

రెబ్బెన, మే 28 : బీసీ గణన చేపట్టాలని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కడతల మల్లయ్య, కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లేశ్ కోరారు. గోలేటి గ్రామంలో మంగళవారం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 52 శాతం బీసీ కులాల జనాభా ఉందని, జనాభా ప్రతిపాదికగా గ్రామ పంచాయతీల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ముదిరాజ్ సంఘం నాయకుడు తోట లక్ష్మణ్, మేర సంఘం నాయకుడు అక్కేవార్ దయాకర్, మైనార్టీ నాయకుడు ఆసీఫ్ అలీ, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకుడు వేయిగండ్ల కృష్ణ, యూత్ నాయకుడు పంబాల శ్రీనివాస్, గట్టు తిరుపతి, పరికిపండ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి

లక్షెట్టిపేట : విగ్రహానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్ కాంతయ్య

లక్షెట్టిపేట, మే 28 : లక్షెట్టిపేట పట్టణంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత నందమూరి తారక రామారావు జయంతిని వివిధ పార్టీలు, సంఘాల నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కరీంనగర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నలుమాస కాంతయ్య, వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు చాతరాజు రాజన్న, చల్ల నాగభూషణం, కాసు సురేశ్, నడిమెట్ల రాజన్న, కారుకూరి తిరుపతి, రాందేని తిరుపతి, బండి రాజలింగు, సత్యం, రాజ గురువయ్య, అంకతి కిషన్, మోటపల్కుల గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

**నస్పూర్ మున్సిపాలిటీలో..**

సీసీసీ నస్పూర్, మే 28 : నస్పూర్ మున్సిపాలిటీలో ఎన్టీఆర్ జయంతిని ఆయా పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. శ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద గల విగ్రహానికి పూలమాలు వేసి, నివాళులర్పించారు. కమ్మ వారి సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. నాయకులు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, జక్కుల రాజేశం, తలారి రాజు, పోన గోటి రంగారావు, గుర్రం మోహన్‌రెడ్డి, మోతె రాఘవరెడ్డి, చిలుముల నాగరాజు, కొప్పర్తి రాజం, తిప్పని రామయ్య, కుంచె భూపతి, పొగాకు రమేశ్, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

**బెల్లంపల్లిలో..**

బెల్లంపల్లి, మే 28 : పట్టణంలోని టీఎన్టీయూసీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు, టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు టీ మణిరామ్‌సింగ్, పట్టణ ఉపాధ్యక్షుడు బొల్లు మల్లయ్య, నాయకులు చింతల రమేశ్, రామగౌని గంగాధర్ గౌడ్, ఎండీ సుభాన్, ఎన్ పాండే, ఏ కుమార్, పొంతం యాదగిరి, మేకల నర్సింగ్, వో జీవరత్నం, పెండ్యాల శ్రీనివాస్, అలువాల కుమార్, ఎండీ హసన్, ఎం రాజయ్య, ఏ శంకర్, కాసర్ల వెంకటేశ్ పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల పరిశీలన

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో రాములు

కోటపల్లి, మే 28 : కోటపల్లి మండలం ఆలుగామ, పారుపల్లి, కొల్లూరు, దేవులవాడ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంచిర్యాల ఆర్డీవో రాములు పరిశీలించారు. కేంద్రాల్లో రైతులకు ఇబ్బందుల్లేకుండా చూడాలని, ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి, మిల్లులకు పంపాలని సూచించారు. ధాన్యంలో కోత విధించాలని చూసినా, రైతులను ఇబ్బందులకు గురి చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేంద్రనాథ్, ఆర్ఐ రాజలింగు పాల్గొన్నారు.

## పార్కు స్థలానికి ప్రహరీ నిర్మించాలి

చైర్మన్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

మంచిర్యాలటౌన్, మే 28: మంచిర్యాల మున్సిపాలిటీ పరిధి ఉమర్‌మియా హౌసింగ్ సొసైటీ లేఅవుట్ స్థలంలో మున్సిపాలిటీకి కేటాయించిన ఎకరం పైగా స్థలానికి వెంటనే ప్రహరీ నిర్మించాలని బీఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంకం నరేశ్ కోరారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య, కమిషనర్ మారుతీ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటీ భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత అందిరిపైనా ఉన్నదని, అందుకే అవసరమైన నిధులు వెచ్చించి ఉమర్‌మియా సొసైటీ ఇచ్చిన పార్కు స్థలాన్ని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సుంకరి రమేశ్, తాజుద్దీన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎండీని కలిసిన యువ నాయకుడు

సీఎండీ బలరాంకు మొక్క అందిస్తున్న విమలేశ్

రెబ్బెన, మే 28 : హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సీఎండీ బలరాంను మంగళవారం బీఆర్ఎస్ యువ నాయకుడు గుంపుల విమలేశ్ మర్యాద పూర్వకంగా కలిశారు. పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్న ఆయనకు మొక్క అందించి, పలు విషయాలను దృష్టికి తీసుకవెళ్లినట్లు పేర్కొన్నారు.

## లోక్ అదాలత్ విజయవంతం చేయండి

మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ పర్వతపు రవి

చెన్నూర్ టౌన్, మే 28 : చెన్నూర్ పట్టణంలో జూన్ 8న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని మెజిస్ట్రేట్ పర్వతపు రవి కోరారు. స్థానిక జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానం ప్రాంగణంలో మంగళవారం పలు విభాగాల ప్రభుత్వ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ మంచి అవకాశమని, సద్వినియోగం చేసుకోవాలని రూరల్ సీఐ తెలిపారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ నిల్వల సీజ్

సీజ్ చేసిన ఇసుక వద్ద మైనింగ్, రెవెన్యూ సిబ్బంది

సీసీసీ నస్పూర్, మే 28 : నస్పూర్ మున్సిపాలిటీలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను అధికారులు సీజ్ చేశారు. తహసీల్దార్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మున్సిపల్ పరిధిలోని సీతారాంపల్లి గ్రామంలో మైనింగ్, రెవెన్యూ అధికారులు పర్యటించి, నిల్వలను గుర్తించారు. అనుమతులు లేకుండా ఇసుక నిల్వ చేయడంతో సీజ్ చేశారు. ఇసుక విలువ సుమారు రూ.2 లక్షలు ఉంటుందని తహసీల్దార్ తెలిపారు. అనుమతులు లేకుండా గోదావరి నుంచి ఇసుక తరలించినా, నిల్వ చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఎస్ఆర్వో శ్రావణ్‌కుమార్, ఆర్ఐలు మాంతయ్య, చందర్ పాల్గొన్నారు.

## వాటా జూన్‌లోనే చెల్లించాలి

మందమర్రి, మే 28: గత ఆర్థిక సంవత్సరం సింగరేణి సంస్థ సాధించిన లాభాల్లో కార్మికులకు చెల్లించాల్సిన వాటాను జూన్‌లోనే చెల్లించాలని హెచ్ఎంఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు జే శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మందమర్రి పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ వచ్చే నెలలోనే సింగరేణి లాభాల ఆడిటింగ్ వివరాలను ప్రభుత్వానికి తెలుపనున్నారని, ఇదే సమయంలో లాభాల వాటా చెల్లింపు తేదీని ప్రకటించాలని కోరారు. ఈ సమావేశంలో హెచ్ఎంఎస్ కేంద్ర నాయకుడు వెల్ది సుదర్శన్, ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, ఏరియా నాయకులు చొప్పరి రామస్వామి, అశోక్‌కుమార్, బిరుదుల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లుల్లో తనిఖీ

హాజీపూర్, మే 28 : మండలంలోని పలు రైస్ మిల్లులను హాజీపూర్ తహసీల్దార్ సతీశ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యం తీసుక వచ్చిన లారీలను ఎప్పటికప్పుడు అన్‌లోడ్ చేసి, రైతులకు, లారీ డ్రైవర్లకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఆయన వ